సంపుటి - 5 ఏప్రిల్ - 2022 సంచిక - 10

# జీవస్వరం

ఆధ్యాత్మిక మాస పత్రిక


తండ్రి గారి సందేశం............................................3

పునరుత్థానం ..................................................5

కరోనా -మనం..................................................7

దేవుని వద్దకు తిరిగి రావడం...................................9

మ్యాక్సిమిలియన్ కోల్బె ........................................11

బైబిల్ దర్శనం................................................13

శుభవచనం బైబిల్ క్విజ్.......................................15

ఇంద్రధనుస్సు.................................................17


ఏంజెల్స్ కార్నర్...............................................18

యువస్పందన..................................................19

బైబిల్ దృశ్యమాలిక...........................................21


శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు..........................23












**ముద్రణానుమతి**

**బిషప్ ప్రిన్స్ అంతోని గారు**

**ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు**

**సంపాదక వర్గం**

ఫాదర్ సిజో | ఫాదర్ ప్రిన్స్
సిస్టర్ హృదయ ASMI | సిస్టర్ క్రిస్టీన CMC
Mr. M. సత్యం | Mr. J. లూర్థు స్వామి
Mrs. K. శ్రీలత

**టైపింగ్ సహకారం** – D. ప్రిన్సి




**జీవస్వరం**
**బిషప్స్ హౌస్**
మంచిర్యాల- 504 208
మంచిర్యాల జిల్లా
తెలంగాణ

Cell: 09398764408

Email ID - jeevaswarammagazineadb@gmail.com

**Jeevaswaram**
**Bishop's House**
Mancherial - 504 208
Mancherial Dist
Telangana State

"క్రీస్తు మనలను ప్రేమించినందు చేతనే దేవుని సంతోషపరచు సువాసనతో కూడిన అర్పణగను, బలిగను, మన కొరకై తన ప్రాణములను సమర్పించెను. అట్లే మీరును ప్రేమతో నడుచుకొనుడు." (ఎఫెసీ 5,2)





# తండ్రి గారి సందేశం....

## నూతన సృష్టిగా మారడం ముఖ్యం

**క్రీస్తు నాథుని యందు ప్రియ సహోదరీ సహోదరులారా!**

మనం ఇప్పుడు తపస్సు కాలంలో ఉన్నాం. త్వరలోనే పునరుత్థాన పండుగను కొనియాడబోతున్నాం. ఈ తపస్కాలంలో రకరకాలైన పుణ్యక్రియలు మనం చేస్తూ ఉంటాం. కాని పుణ్యక్రియల కంటే, ఆచారాల కంటే ముఖ్యం నూతన సృష్టిగా మారడం! పునీత పౌలు గారు అంటున్నారు "ఎవడైనను సున్నతి పొందెనా లేదా అను విషయం అనవరసము. ముఖ్యమైన విషయము ఏమనగా, అతడు నూతన సృష్టియగుటయే" (గలతీ 6,15). తపస్కాల ఆచారాలు, పుణ్యక్రియలు నూతన సృష్టిగా మారడానికి దోహదపడాలి. కావున మనం బాహ్యమైన ఆచారాల మీద కాకుండా హృదయపరివర్తన మీద దృష్టి సారించాలి. యోవేలు ప్రవక్త అంటున్నారు "మీ బట్టలు చించుకొనుట చాలదు. మీ గుండెలను ముక్కలు చేసికొనుడు" (యోవేలు 2,13). హృదయ పరివర్తన చెంది నూతన సృష్టిగా జీవించాలంటే మనం ముఖ్యంగా రెండు కార్యాలు చేయాలి. 1. పవిత్రాత్మ అభిషేకమును పొందడం, 2. దైవ వాక్కులు హృదయంలో నింపుకోవడం.

### 1. పవిత్రాత్మ అభిషేకమును పొందడం

నూతన జీవితానికి ఆధారం పవిత్రాత్మ. పవిత్రాత్మ మనలో నూతనత్వమును నింపి మనలను నూతన సృష్టిగా తీర్చిదిద్దుతుంది. యేసు ప్రభువు అన్నారు "మనుష్యుడు నూతనముగా జన్మించిననే తప్ప దేవుని రాజ్యమును చూడజాలడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (యోహాను 3,5). ఈ నూతన జననం పవిత్రాత్మ ద్వారా జరుగుతుంది. అందుకే యేసు ప్రభువు అన్నారు "ఒకడు నీటి వలన, ఆత్మవలన జన్మించిననే తప్ప దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (యోహాను 3,5). పవిత్రాత్మ అభిషేకంతో నింపబడి ఆత్మవలన మరల జన్మించడం నూతన సృష్టిగా మారడానికి నాంది.

పునరుత్థానుడైన యేసు ప్రభువు తన శిష్యులను నూతన వ్యక్తులుగా మార్చడం కోసం వారికి పవిత్రాత్మను అనుగ్రహించారు (యోహాను 20,22). సృష్టి ప్రారంభంలో యావే దేవుడు ఆది మానవుని ముక్కు రంధ్రములలో ప్రాణవాయువును ఊది ఆయనను జీవం గల వానిగా మార్చినట్లు యేసు ప్రభువు శ్వాసను ఊది, పవిత్రాత్మను అనుగ్రహించి తన శిష్యులను నూతన జీవంతో నింపారు. ఇప్పుడు మనం నూతన సృష్టిగా మారాలంటే ఈ పవిత్రాత్మ అభిషేకమును పొందడం చాలా అవసరం. వాస్తవానికి పవిత్రాత్మ మనయందు నివసిస్తుంది. (యోహాను 11,17; 1 కొరింతీ 3,16; 6,19). కానీ ఈ పవిత్రాత్మ అభిషేకమును మనం నిర్లక్ష్యం చేయకుండా కాపాడుకోవాలి. దానిని ప్రజ్వలింప చేయాలి. (1 తిమోతీ 4,14; 2 తిమోతీ 1,6).

**2. దైవవాక్కులను హృదయములో నింపుకోవాలి.**

నూతన సృష్టిగా మారి, పవిత్రంగా జీవించాలంటే మన హృదయంలో దేవుని వాక్కులను నింపుకోవాలి. కీర్తన కారుడు అంటున్నారు "నీకు ద్రోహముగా పాపము చేయకుండుటకు గాను నీ వాక్యమును నా హృదయమున నిల్పుకొంటిని" (కీర్తన 119,11).

యేసు ప్రభువు ధర్మశాస్త్ర గ్రంథాన్ని క్షుణ్ణంగా చదివి, వాక్కులను హృదయములో పదిలపరచుకొని సందర్భానుసారంగా వాడుకున్నారు. సైతాను యేసును శోధించినప్పుడు యేసు ప్రభువు పాత నిబంధనములోని వాక్యాలను గుర్తు చేసుకొని శోధనలను జయించారు, సైతాన్ను ఓడించారు (మత్తయి 4,4 = ద్వితీ 8,13; మత్తయి 4,7 = ద్వితీ 6,16; మత్తయి 4,10 = ద్వితీ 6,13-14). ఈ విధంగా మనం దేవుని వాక్కులను హృదయంలో నిల్పుకుంటే పవిత్రంగా జీవించగలుగుతాం, శోధనలను జయించ గలుగుతాం; ఎందుకంటే, దేవుని వాక్కులకు మనలను శుద్ధి చేసే శక్తి ఉంది. యేసు అన్నారు "నేను మీతో చెప్పిన మాట వలన మీరు ఇప్పుడు శుద్ధులైతిరి" (యోహాను 15,3). ఆ విధంగా దేవుని వాక్కులకు దుష్టాత్మలను ఓడించే శక్తి కూడా ఉంది. యేసు ప్రభువు తన దగ్గరకు వచ్చిన పిశాచ పీడితులను తన మాటతో స్వస్థపరచారు (మత్తయి 8,16). కావున మన హృదయంలో మనం నిల్పుకొనే దైవవాక్కులు పవిత్రంగా జీవించడానికి, చీకటి శక్తులను జయించడానికి మనకు తోడ్పడుతాయి. ఈ తపస్సుకాలంలో పవిత్రాత్మ అభిషేకంతో, దేవుని వాక్కులతో నింపబడి నూతన జీవితం ప్రారంభించే ప్రయత్నం చేద్దాం.

జీవము గలిగిన సజీవ దేవుని జీవస్వరం మనలనందరిని జీవింపజేయును గాక. ఆమెన్.

క్రీస్తు నందు మీ తండ్రి
**బిషప్ ప్రిన్స్ అంతోని**
ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు

**ప్రభూ! నేను నిన్ను శరణు వేడుచున్నాను. శత్రువుల నుండి నన్ను కాపాడుము. నీవు నా దేవుడవు కనుక నీ చిత్తమును పాటించు విధానమును నాకు ఎరిగింపుము. నీ మంచి ఆత్మము నన్ను సరళ మార్గమున నడిపించును గాక! (కీర్తన 143,9-10)**



# పునరుత్థానం

ప్రియులారా, యేసు ప్రభు పునరుత్థానమును గురించి పరిశుద్ధ గ్రంథం ఆధారంగా ధ్యానిద్దాం.

1. క్రీస్తు పాతాళములో విడువబడలేదు. ఆయన శరీరము కుళ్ళిపోలేదు అని దావీదు ముందుగా తెలిసికొని ఆయన పునరుత్థానమును గూర్చి చెప్పెను. (అ.కా. 2,31)

2. ప్రభువైన యేసు పునరుత్థానమును గూర్చి అపోస్తులులు మహాశక్తితో సాక్ష్యము లిచ్చిరి. సర్వేశ్వరుడు తన దైవకృపను సమృద్ధిగా వారిపై క్రుమ్మరించెను. (అ.కా. 4,33)

3. కాని, ఆయన మృతులలో నుండి పునరుత్థాను డైనందున పవిత్ర పరచు ఆత్మ శక్తితో దేవుని కుమారుడుగ నియమింపబడెను. (రోమీ 1.4)

4. ఆయన మరణములో మనము ఆయనతో ఏకమైయుండిన, ఆయన పునరుత్థానములో కూడ మనము తప్పక ఆయనతో ఏకమైయుందుము. (రోమి 6,5)

5. మృత్యువు నుండి క్రీస్తు జీవముతో లేవనెత్తబడెను అని గదా మా సందేశము! మరి మృతుల పునరుత్థానము లేదని మీలో కొందరు ఎట్లు చెప్పుచున్నారు? (1 కొరంతీ 15,12)

6. అపుడు యేసు " నేనే పునరుత్థానమును జీవమును, నన్ను విశ్వసించువాడు మరణించినను జీవించును. జీవించి ఉండగా నన్ను విశ్వసించు ప్రతివాడు ఎన్నటికి మరణింపడు. నీవు దీనిని విశ్వసించుచున్నావా?" (యోహాను 11,25-26),

7. అతడు వారితో "మీరు భయపడకుడు. సిలువ వేయబడిన నజరేయుడగు యేసును మీరు వెదకుచున్నారు. ఆయన పునరుత్థానుడయ్యెను. ఇక్కడ లేడు. వచ్చి ఆయనను ఉంచిన స్థలము చూడుడు. (మార్కు 16,6)

8. "ఆయన ఇక్కడ లేడు, లేచియున్నాడు. మనుష్య కుమారుడు పాపుల చేతికి అప్పగింపబడి, సిలువ వేయబడి, మూడవ రోజున సజీవుడై లేవవలెనని మీతో

చెప్పెను గదా! ఆయన గలిలీయలో ఉన్నప్పుడు మీతో చెప్పిన మాటలు స్మరింపుడు" అనిరి. (లూకా 24,6-7).

9. మన ప్రభువు యేసుక్రీస్తు తండ్రియైన దేవుడు స్తుతింపబడునుగాక! మృతులలో నుండి యేసుక్రీస్తును ఆయన పునరుత్థానమొనరించి, దాని మూలమున మనకు నూత్నజీవమును ప్రసాదించెను. విశిష్టమగు ఆయన కనికరమే దీనికి కారణము. ఇది మనలను సజీవమగు నిరీక్షణతో నింపును. (1 పేతురు 1,3)

10. దూత స్త్రీలతో "భయపడకుడు. మీరు సిలువ వేయబడిన యేసును వెదకుచున్నారని నేను ఎరుగుదును. ఆయన ఇక్కడ లేడు. తాను చెప్పినట్లు సమాధి నుండి లేచెను. ఆయనను ఉంచిన స్థలమును చూడుడు."
(మత్తయి 28,5-6)

11. ఏలన, మేము క్రీస్తు ప్రేమచే పరిపాలింప బడుచున్నాము. అందరి కొరకు ఆయన ఒక్కడు మరణించెనని మనము ఇప్పుడు గుర్తించితిమి గదా! అనగా మానవులందరు ఆయన మృత్యువు నందు పాల్గొందురనియే గదా భావము. జీవించుచున్న వారు, ఇక మీదట కేవలము తమ కొరకు కాక, ఆయన కొరకే జీవించుటకు క్రీస్తు మానవులందరి కొరకు మరణించెను. ఆయన మరణించి, పునరుత్థానము చెందినది వారి కొరకే గదా! (2 కొరంతీ 5,14-15)

12.నేను పొందిన దానిని మీకు మొదట అందించితిని. పరిశుద్ధ గ్రంథమున వ్రాయబడినట్లు క్రీస్తు మన పాపముల కొరకై మరణించెను. పరిశుద్ధ గ్రంథమున, వ్రాయబడినట్లు ఆయన సమాధి చేయబడి, మూడవ దినమున సజీవుడుగ లేవనెత్తబడెను.
(1 కొరంతీ 15, 3-4)

13. ఈ జలము జ్ఞానస్నాన సూచకమగు ఒక చిహ్నము. నేడు ఈ జ్ఞానస్నానమే మిమ్ము కాపాడును. కాని కేవలము శారీరక శుద్ధిచే కాదు. పవిత్రమగు అంత:కరణముచే దేవునికి చేయబడిన వాగ్దానము ద్వారా అది మిమ్ము రక్షించును. యేసుక్రీస్తు పునరుత్థానము ద్వారా జ్ఞానస్నానము మిమ్ము రక్షించును.
(1 పేతురు 3,21)

14. నీ నోటితో యేసు 'ప్రభువు' అని ఒప్పుకొని, మృతులలో నుండి దేవుడు ఆయనను లేవనెత్తనని నీ హృదయమున నీవు విశ్వసించినచో నీవు రక్షింపబడుదువు. (రోమీ 10,9)

15. ఐనచో శిక్ష విధించువాడు ఎవడు? క్రీస్తు యేసే! ఆయన చనిపోయి జీవముతో లేవనెత్తబడి, దేవుని కుడి ప్రక్కన ఉండి మన మధ్యవర్తిగ మనకొరకై విజ్ఞాపన చేయువాడు. (రోమీ 8,34)

16. ఏలన, జీవించియున్న వారిని, మరణించిన వారిని పాలించు నిమిత్తమే క్రీస్తు మరణించి సజీవుడయ్యెను. (రోమీ 14,9)

పియులారా! క్రీస్తు పునరుత్థానంలో విశ్వాసముంచి జీవిద్దాం. దేవుడు మనలందరిని దీవించును గాక. ఆమెన్.



# కరోనా – మనం

**గత సంచిక తరువాయి భాగం**

కరోనా వైరస్ ఏం నేర్పిస్తుందంటే డబ్బు లేకపోయినా జీవించగలమురా! ఉద్యోగం ఊడిపోయినా జీవించగలమురా! ఎంతమందికి ఉద్యోగాలు ఊడిపోలేదు, ఎంతమందికి జీతాలు కట్ కాలేదు, కరోనా సమయంలో ఎంత మంది అప్పులు పాలు కాలేదు? అయినా బ్రతకగలిగామంటే అంది కచ్చితంగా దేవుని కృపనే! మన మనస్సులకు, మన ఆత్మలకు సున్నితత్వం ఉంటే మనం తప్పకుండా దేవుని కృపను తెల్సుకోగలం. అనుభవించగలం. మరియొకటి మనకు కావలసింది వినయం. వినయం, విగ్రవీగడానికి వ్యతిరేకం. విగ్రవీగి చూడండి. దేవుడే మీ మొదటి శత్రువు తగ్గించు కొని చూడండి. దేవుడే మీ మొదటి మిత్రుడు. నిన్ను నువ్వు ఎంతగా తగ్గించుకుంటావో, అంతగా నీవు దేవుని కృపను పొందగలవు. కరోనా వైరస్ ఎందర్ని తాకలేదు? బ్రిటిష్ ప్రైమినిష్టర్ కంటే మనం ధన్యులం, భారతదేశపు హోంమినిష్టర్ కంటే మనం ధన్యులం గర్విష్ఠులను, అహంకారులను ఆయన అణచి వేస్తాడు. వినయాత్ములకు ఆయన దారాళమైన కృపను అనుగ్రహిస్తాడు. ఈ విషయాన్ని మనం నేర్చుకున్నామా? ఆలోచించండి! మనం ఎంత వినయాత్ములమో మన ఫేస్‌బుక్ చూస్తే తెలుస్తుంది. మన వాటప్స్ స్టేటస్ చూస్తే తెలుస్తుంది. ఎంత విరిసి పాటు! ఎంత మిడిసిపాటు! అసలు మనం ఏం చూసుకొని ఇదంతా చేస్తున్నాం? రోజూ స్టేటస్ పెట్ట మని అసలు ఎవరైనా మనల్ని అడిగారా? కాస్తన్న

మనం ఆలోచించగలిగితే "ప్రభువుతో నా స్టేటస్ ఏంటి?" అని ముందుగా ఆలోచించాలి. ఈ రోజు గనుక ప్రభువు వస్తే మనలో మనం చూసేది ఒక్కటే. వేరేం చూడరు. మనం నేర్చుకోవలసిన ఇంకో విషయం ఏమిటంటే, మనం చాలని వాళ్ళం కాబట్టి, మనం చాలని తనంలో, ప్రతి విషయంలో దేవునిపై ఆధారపడాలి. పౌలు గొప్ప విషయాల్ని సాధించాడు. కానీ, ఒక్క విషయాన్ని ఆయన ఎప్పుడూ మరచిపోలేదు. "నేను ఏదైనా చేయగలను, అన్నిటిని సాధించగలను కాని నా శక్తితో కాదు. ఆయన శక్తితో".

**ప్రియ చదువరీ!**

మనం చేసే ప్రతీపనిలో, ప్రతీ ఆలోచనలో అది ఏదైనా కానివ్వండి. ఆయనపై ఆధారపడడం నేర్చుకోవాలి. దేవుని కృప లేకపోతే సంతోషంగా మనం మనసార నవ్వలేమని గ్రహించండి. దావీదు ఎందుకు అంత గొప్పవాడయ్యాడు? దావీదు ఏం చేయాలన్న ముందు దేవుని సన్నిధికి వేళ్ళేవాడు. "దేవుని యొద్ద విచారణ చేయగా" ఆయన మనస్సేంటి? ఆయన గుండె చప్పుడేంటి? ఆయన ఏమనుకుంటున్నాడు? ఎంత ఆధారపడడమో చూడండి. అంతే కాదు, ధర్మశాస్త్రం చదవాలన్నా, దాన్ని గ్రహించాలన్నా "దేవా! నా కన్నులు తెరువు" ఎంత ఆధారపడడం చూడండి. "నీ ధర్మశాస్త్రంలోని ఆశ్చర్యకరమైన సంగతులను చూచునట్లు నా కన్నులు తెరువుము". కరోనా వైరస్ చాలా పాఠాలు నేర్పిస్తుంది. ఇంకో పాఠం ఏమిటంటే "అన్నిటిని మనం కంట్రోల్ చేయలేమని" కాని దేవుడు అన్నిటిని కంట్రోల్ చేయగలడు ఎందుకంటే ఆయన సర్వాధికారి! సర్వాధికారి అంటే ఈ విశ్వంలోని ప్రతీ సూక్ష్మ విషయాన్ని ఎరిగినవాడు. ప్రతిదాన్ని అదుపు చేయగలిగేవాడు. దాన్నే యేసు ప్రభువు మనకర్థమయ్యే విధంగా చెప్పారు. దేవుని అనుమతి లేకుండా మన తలలోని ఒక్క వెంట్రుక కూడ రాలదని, ఆయన అనుమతి లేకుండా పిచ్చుక కూడ నేలరాలదు. కరోనా వచ్చిందంటే తప్పకుండా ఆయన అనుమతి ఉంది. ఎందుకు ఆయన అనుమతి ఉంది? మనకు పాఠాలు నేర్పించడానికి. ఎందుకు అరణ్యంలో సర్పాలు వచ్చికాటేశాయి? ఎందుకు అరణ్యంలో దాహానికి తహతహలాడి పోయారు? పాఠాలు నేర్పించడానికి.

**తరువాయి భాగం వచ్చే సంచికలో**

లూర్థుస్వామి,
బెల్లంపల్లి

---

"ప్రభువును నమ్మినవారు
నూత్న బలమును
పొందుదురు.
వారు పక్షిరాజువలె రెక్కలు
చాచి పైకెగురుదురు. అలసట
లేక పరుగెత్తుదురు. బడలిక
లేక నడకసాగింతురు"
(యెషయా 40,31)




# దేవుని వద్దకు తిరిగి రావడం

1. "వాటి ముందు వెనుకల అగ్ని ప్రజ్వరిల్లు చున్నది. అవి రాకముందు భూమి ఏదెను తోటవలె కళకళలాడుచుండెను. కాని అవి పోయిన పిదప నేల ఎడారి అగును. అవి దేనిని వదలిపెట్టుట లేదు" (యోవేలు 2,3)

2. "ఇస్రాయేలీయులారా! మీరు మీ దేవుడైన ప్రభువు చెంతకు మరలి రండు. మీ పాపమే మీ పతనమునకు కారణమైనది" (హోషేయ 14,1)

3. "ఇప్పుడు నేను మీతో చెప్పునదేమనగా మీరు నా చెంతకు రండు, నేను మీ చెంతకు వత్తును" (జెకర్యా 1,3)

4. "మీరు నన్ను శరణు వేడి నా యాజ్ఞలను పాటింతురేని మీరు దూరదేశములకు బహిష్కరింపబడి యున్నా నేను నా ఆరాధనా స్థలముగా ఎన్నుకొనిన ఆ తావుకు మిమ్ము మరల కొనివత్తున'ని నీవు పూర్వము నీ భక్తుడు మోషే ద్వారా నుడివిన వాక్కును స్మరించుకొనుము" (నెహెమ్యా 1,9)

5. "ప్రభువు నుండి వైదొలగిన వారందరు తిరిగి రండు. నేను మీకు చికిత్స చేసి మిమ్ము విశ్వాస పాత్రులుగా చేయుదుననగా, మీరిట్లనుచున్నారు. 'ప్రభూ! మేము నీ చెంతకు వచ్చుచున్నాము. నీవే మాకు దేవుడువు" (యిర్మీయా 3,22)

6. "మనము మన మార్గములను పరిశీలించి చూచుకొని ప్రభువు వద్దకు తిరిగి వత్తము" (విలాపగీతాలు 3,22)

7. "మనము మరల ప్రభువునొద్దకు పోదము. అతడు మనలను చీల్చివేసెను, కాని ఇపుడు మనలను బాగుచేయును. అతడు మనలను గాయపరచెను. కాని యిపుడు మన గాయములకు కట్టుకట్టును" (హోషేయ 6,1)

8. "యాకోబు వంశజులారా! మీరిపుడు మీ దేవుని చెంతకు మరలిరండు. అతని పట్ల భక్తిని, నీతిని ప్రదర్శింపుడు. ఆ ప్రభువు దయకొరకు ఓపికతో వేచియుండుడు" (హోషేయ 12,6)

9. "విశ్వాసఘాతకులైన ప్రజలారా! మీరు నా చెంతకు మరలిరండు. మీకు యజమానుడను నేను. నేను ప్రతి పట్టణము నుండి మీలో ఒకనిని, ప్రతి తెగ నుండి మీలో ఇద్దరిని ఎన్నుకొని వారిని సియోను కొండకు గొని వత్తును" (యిర్మీయా 3,14)

10. "అతడు సియోను పౌరుల యొద్దకు, పాపము నుండి వైదొలగిన యాకోబు సంతతి వద్దకు రక్షకుడుగా వేంచేయును" (యెషయా 59,20)

11. "యిస్రాయేలీయులారా! మీరు తిరిగి రాగోరెదరేని నా చెంతకే తిరిగిరండు. మీరు నేను అసహ్యించుకొను విగ్రహములు తొలగించి నన్ను అనుసరింతురేని, యథార్థముతో, న్యాయబుద్ధితో, చిత్తశుద్ధితో నా పేరు మీద ప్రమాణము చేయుదురేని, వివిధ జాతుల ప్రజలు మీ వలె తామును దీవెనలు పొందవలెనని నన్నర్థింతురు, నన్ను కొనియాడుదురు"
(యిర్మీయా 1,1-2)

12. "నీవు వెళ్లి ఉత్తర దిక్కున నన్ను యిస్రాయేలుకు ఇట్లు బోధింపుము. విశ్వాసఘాతకురాలవైన యిస్రాయేలూ! నీవు చెంతకు మరలిరమ్ము. నేను కరుణాళుడను. కనుక నీపై కోపింపను. నీ మీద నిరంతరము ఆగ్రహము చెందను" (యిర్మీయా 3,12)

13. "దుర్మార్గులు తమ మార్గము విడనాడుదురుగాక! తమ ఆలోచన మార్చుకొందురుగాక! వారు ప్రభువు వద్దకు మరలి వచ్చినచో, ఆయన వారి మీద దయజూపును. మన దేవుడు వారిని మిక్కుటముగా మన్నించును" (యెషయా 55,7)

14. "నా మీద తీవ్రముగా తిరుగుబాటు చేసిన యిస్రాయేలీయులు నా యొద్దకు తిరిగి రావలెను" (యెషయా 31,6)

15. "మీ పితరుల వలె మీరు నా ఆజ్ఞల నుండి వైదొలగి వానిని పాటింపరైతిరి. మీరు నా చెంతకు వత్తురేని, నేను మీ చెంతకు వత్తును. కాని 'నీ చెంతకు రావలెనన్న మేమేమి చేయవలయున'ని మీరడుగుచున్నారు" (మలాకీ 3,7)

16. "మీకు బాధలు సంభవించును. నేను పేర్కొనిన కష్టములన్ని వాటిల్లును. కాని మీరు చివరకు ప్రభువు నొద్దకు తిరిగివచ్చి ఆయన మాట విందురు"
(ద్వితీ 4,30)


17. "ప్రభువు ఐగుప్తీయులను శిక్షించును. కాని వారిని మరల స్వస్థపరచును. ఆ ప్రజలు ప్రభువుకు మనవి చేయుదురు. ఆయన వారి వేడుకోలు ఆలించి, వారిని స్వస్థపరచును" (యెషయా 19,22)

18. "ఇస్రాయేలీయులలో శేష జనము మాత్రమే బలాఢ్యుడైన తమ దేవుని వద్దకు తిరిగివత్తురు" (యెషయా 10,21)

19. "మీరు, మీ సంతానము, నేడు నేను మీకు విధించిన ఆజ్ఞలకు పూర్ణముగా బద్ధులై, ప్రభువు నొద్దకు పూర్ణ హృదయముతో, ఆత్మతో మరలివత్తురేని, ప్రభువు మీ మీద దయచూపును. ప్రభువు మిమ్ము వివిధ జాతుల మధ్య చెల్లాచెదరు చేసెనుగదా! అచటి నుండి మిమ్ము మరల తోడ్కొని వచ్చును. మీరు మరల అభివృద్ధి చెందునట్లు చేయును" (ద్వితీ 30,2)

20. "దేవుని దరికి చేరుకొనుడు. అప్పుడు ఆయన మీకు దగ్గర వాడగును. పాపాత్ములారా! మీ చేతులు శుభ్రము చేసికొనుడు. ద్విమనస్కులారా! హృదయములను శుద్ధి యొనర్చుకొనుడు"
(యాకోబు 4,8)

21. "మీరు త్రోవ తప్పిన గొఱ్ఱెలవలె ఉంటిరి. కాని ఇప్పుడు, మీ ఆత్మలకు రక్షకుడును, కాపరియు అగువాని యొద్దకు మీరు మరలి ఉన్నారు" (1 పేతురు 2,25)




## మ్యాక్సిమిలియను కోల్బె

**(పోలెండుదేశ ఫ్రాన్సీసుసభ గురువు, కష్టతర శతాబ్ద పాలక పునీతుడు, అభినవ అపోస్తలుడు, వేదసాక్షి క్రీ॥శ॥ 1894 - 1941)**

పోలెండుదేశంల లోడ్స్ నగర దాపులోని జదున్‌స్కావోల గ్రామంలో 1894 జనవరి 7 లేక 8న పునీత మేక్సిమిలియను మేరి కోల్బె జన్మించారు. క్రీస్తు సుగుణాలయెడల బాగా ఆకర్షితులయ్యారు. వీరి జ్ఞానస్నానం పేరు రేమండ్. క్రీస్తు అనుచరుడు కాగోరి ఫ్రాన్సీసువారి సభలో చేరారు. 1911 మరియు 1917లో గురుశిక్షణా వ్రతాలు స్వీకరించారు. క్రీ॥శ॥ 1918లో పరిశుద్ధ రోమునగరంలో గురుపట్టాను పొందారు. గురువుగా మేక్సిమిలియన్ అనుపేరును ధరించారు. పిమ్మట పోలెండు సొంతగడ్డకు విచ్చేశారు.

వీరికి దేవమాత యెడల అపారమైన భక్తి ఉండేది. క్రీస్తు విశ్వాసం వెదజల్లడానికి వీరు 'నిష్కళంక మరియమాత దళం'ను నెలకొల్పారు. మాతృదేశంలోను అనేక ఇతర దేశాల్లోను ఈ దళ కార్యక్రమం విస్తరింపజేశారు. వీరు 'జన్మపాపరహితోద్భవి దండు' పేరట ఒక మాసపత్రికను కూడ నెలకొల్పి తమ విశ్వాస భావాల్ని వేలాది భక్తులకు అందించారు. 1927లో ''నిర్మలమాత నగరాలు'' అని అర్థం నిచ్చే 'నియోపొకలనోవ్' సభను స్థాపించారు. దీని ప్రధాన కేంద్రం వార్సాపట్టణంకు 25 మైళ్ల దూరంలోని ప్రదేశంలో నిర్మింపజేశారు. ఈ సభ జపాను భారతదేశంలోను బాగా విస్తరించింది. వీరు జపానులో వేద ప్రచారకునిగా విరివిగా పనిచేశారు.

1936 వీరు పోలెండులోని తమసభకు సుపీరియరుగా తమ సేవలందించారు. ఆరంభంలోనే దాదాపు ఎనిమిది వందల మందికిపైగా అనుచరులతో సభ కార్యక్రమాల్ని విస్తరిల్లజేశారు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో అనేక బాధలనుభవించారు. 1941లో జర్మనువారు దండెత్తి పోలెండును ఆక్రమించారు. జర్మనీనియంత హిట్లరు ఏర్పరచిన నాజీ పార్టీకి వ్యతిరేకంగా ఉన్న వారిని వారు చంపించేవారు. అందులో భాగంగా ఆ రోజుల్లో ఫాదర్ కోల్బెగారు కూడ బందీగా ఔచ్‌విట్ట్ జైలులో ఉంచబడ్డారు.

నాజీలకు బందీలుగా చిక్కిన వారిలో కొందరికి అనగా దాదాపు పదిమందికి మరణశిక్ష విధింపబడింది. అందులో ఒక వ్యక్తికి ఈ కఠిన శిక్షపడటం ఫాదర్ కోల్బెగారిని కలచివేసింది. ఆ వ్యక్తి పేరు ఫ్రాన్సీజెక్ గజోవ్నిక్ జెక్. ఇతనికి భార్య, అధిక

సంఖ్యలో సంతానం ఉన్నారు. అతన్ని విడిపించాలంటే అతని బదులు తాను మరణించాలని కోల్బె నిశ్చయించారు. అతన్ని సాధారణ బందీల్లోకి మార్చి తాను ఆ స్థానంలో చేరుకున్నారు. ఈ మరణశిక్ష పడిన వారికి అన్నపానీయాలు అందింపబడక మలమల మాడ్చబడ్డారు. వారి శరీరంలోకి ప్రమాదకరమైన ఫినాయిలును ఇంజెక్షను ద్వారా ఎక్కించడం జరిగింది. విపరీతభాదతో వారు నేలపైబడి గిలగిల కొట్టుకున్నారు. ఒక పేద కుటుంబీకుని రక్షించడం కోసం క్రీస్తు బాటను ఎంచుకున్నారు ఫాదర్ కోల్బె. 1941 ఆగష్టు 14న వీరు ఈ బాధామయ ధన్య మరణమొందారు. 1982 అక్టోబరు 10న రెండవ జాన్‌పాల్ పాపుగారిచే పునీత పట్టానొందారు. తన స్థానంలో మరణించిన గురువు పునీత పట్టా పొందినందుకు జీవించి ఉన్న గజోవ్నిక్ జెక్ ఆనందబాష్పాలు రాల్చారు. ఆనాడు "నా ప్రియ సోదరుడా! దేవుని మహిమ కోసం రగులుతున్న నా హృదయం నన్ను నీ స్థానంలో ఉంచాలని ఉవ్విళ్లూరుతోంది" అని ఫాదర్ కోల్బె గారు గజోవ్నిక్ జెక్‌తో పల్కిన మాటలు పదేపదే జ్ఞాపకం తెచ్చుకున్నారు. పదుగురితో పంచుకున్నారు. ఒకటే కృతజ్ఞతలు తెల్పుకున్నారు. మ్యాక్సి మిలియను అనగా గొప్ప శ్రామికుడు అని అర్థం.

**ధ్యానాంశం :**


"తన స్నేహితుల కొరకు తన ప్రాణమును ధారపోయు వాని కంటె ఎక్కువ ప్రేమ కలవాడు ఎవడును లేడు" (యోహాను 15,13)

## మేత్రాసన స్థాయిలో పరిశుద్ధ సిలువ మార్గం

ఏప్రిల్ 08,2022 శుక్రవారం నాడు బొక్కలగుట్ట పుణ్యక్షేత్ర కొండపై మేత్రాసన స్థాయిలో పరిశుద్ధ సిలువ మార్గం నిర్వహించబడుతుంది.

**సాయంత్రం 4.30 గంటలకు పరిశుద్ధ సిలువ మార్గం**
**అనంతరం వాక్య పరిచర్య**
**సిలువతో ఆశీర్వాదం**
**సిలువను ముద్దాడుట**

మనమందరం ఈ సిలువ మార్గంలో పాల్గొని క్రీస్తు మరణాన్ని ప్రకటించుదాం. మీతో పాటు ఇతరులను కూడా బొక్కలగుట్ట కొండపై జరుగు సిలువ మార్గంలో పాల్గొన వలసినదిగా ప్రోత్సహించండి. బొక్కలగుట్టలోని ఈ స్థలాన్ని పవిత్ర పుణ్యక్షేత్రంగా మార్చడానికి మనమందరం కృషి చేద్దాం.



గత సంచిక తరువాయి భాగం

**3.2 దయ్యము పట్టినవాడు 1:21-28**

శిష్యులను పిలిచిన తరువాత యేసు కఫర్నాములో తన పరిచర్యను ప్రారంభించాడు. తన అధికారయుతమైన వేదప్రబోధాన్ని దయ్యమును పారద్రోలుట ద్వారా నిరూపించాడు.

అపవిత్రాత్మ, దయ్యములు సాతానుశక్తికి ప్రతీకలు. అవి దేవునికి, ఆరోగ్యమునకు, మంచికి శత్రువులు. ఈ దుష్టశక్తులకు దేవుని ప్రతినిధులను తెలుసుకునే శక్తి ఉన్నది. అందువలననే, ఆ దయ్యములు క్రీస్తును గుర్తించగలిగి, ఆయన పరిచర్యకు ప్రతిబంధకాలు సృష్టించటానికి ప్రయత్నించినవి. కాని ఈ దుష్టవక్తులు కన్నా క్రీస్తు శక్తి గొప్పది. అది దేవుని శక్తి. అందువలననే, క్రీస్తు ఆ దయ్యమును నోరు మూయించి, వెడలగొట్టగలిగినాడు. క్రీస్తు వాక్కు శక్తివంతమైనది. క్రీస్తు కేవలము బోధకుడు మాత్రమే కాదు స్వస్థపరచువాడు. దయ్యములను వెడలగొట్ట గలిగిన అధికారయుతమైన ఆయన వాక్కుకు ప్రజలు ఆశ్చర్యచకితులైనారు. ప్రజలలో ఆయన కీర్తి వ్యాపించినది. కాని ఆ కీర్తే, ఆయనను నాశనము చేయాలన్న తలంపును శత్రువుల మదిలో నాటింది. ఆయనకు విరోధులను తయారుచేసినది. క్రీస్తు బోధకు, అద్భుతచర్యలకు కేవలము ఆశ్చర్యము, ప్రస్తుతి వెల్లడిచేయుట సరిపోదు. క్రీస్తును చూచి అచ్చెరువొందువారు, ఆయన నడచిన శ్రమల, సిలువ బాటన పయనించాలి.

**3.3 ఆరోగ్య ప్రదానము - 1:29-34**

**(ఎ) 1:29-31 :** మార్కు తన సువార్తలో క్రీస్తు స్వస్థత పరచిన వారిలో ఒక స్త్రీని మొదటి వ్యక్తిగా వర్ణిస్తున్నాడు.

ఆమె సిమోను అత్త. సిమోను అత్త ప్రతిస్పందన కూడా ఆలోచింపదగినది. యేసు శిష్యత్వము కేవలము విరోచిత, గొప్ప త్యాగక్రియలలో మాత్రమే లేదు. అతి సామాన్యమైన గృహపరిచర్యలలో గూడ దాగి ఉన్నది. సిమోను అత్త ఈ సామాన్య గృహపరిచర్యల ద్వారా శిష్యలక్షణమును ప్రకటించిన వారికి మార్గదర్శిగ నున్నది. సరియైన దృక్పథమును వెల్లడి చేసిన స్త్రీల పరిచర్యలలో మార్కు సువార్తలో ఇది మొదటిగా గోచరిస్తుంది. మిగిలినవి: పేద విధవరాలి కానుక (12:41-44), బెతానియాలో అభిషేకించిన స్త్రీ (14:3-9), స్లీవచెంత నిలిచిన స్త్రీలు (15:40-41), చివరిగా పునరుత్థానం తరువాత సమాధిని సందర్శించిన స్త్రీలు (16:1-8).

**(బి). 1:32-34 :** పురవాసులందరు ఇంటివాకిట గుమికూడారన్న విషయము ప్రజలలో పాకినటు వంటి ఆయన కీర్తిని తెలియజేస్తుంది. అవసరములో యేసు వద్దకు వచ్చినవారు అవి తీర్చబడినారు. విశ్వాసముతో ఆయనను అర్థించిన రోగస్తులు, దయ్యము పట్టినవారు స్వస్థత పరుపబడినారు. ఎందువలననగ, క్రీస్తు నిజస్వరూపము కేవలము అధికారయుతముగ దయ్యములను వెళ్ళగొట్టుటలో రోగుల స్వస్థపరచుటలోనే కాదు, నిస్సహాయుడిగ ప్రజల పాపం కోసం స్లీవమీద మరణించుటలో కూడా గలదు. కావున, క్రీస్తు శిష్యులు కేవలము క్రీస్తును అద్భుతకార్యములు చేయువానిగా మాత్రమే గాదు, ఆ బాధామయ సేవకునిగా కూడా క్రీస్తుని స్వీకరించాలి.

**3,4 వేద ప్రచారము - 1:35-39**

ఇక్కడ మనము క్రీస్తు జీవితములో రెండు ముఖ్యాంశములను గమనించవచ్చు. అవి ప్రార్థన, వేద ప్రచారము. మార్కు తన సువార్తలో క్రీస్తును మానవనైజంలో ప్రార్థనావశ్యకతను గుర్తించిన వ్యక్తిగ చూపిస్తున్నాడు. ప్రతి సందర్భములోను క్రీస్తు దేవునికి ఒంటరిగ ప్రార్థన చేసేవాడు. ఒంటరితనములో, కష్టసమయములో, శోధనలలో, ఏదైనా నిర్ణయము తీసుకునే సమయములో యేసు ఒంటరిగ ప్రార్థనలో గడిపేవాడు. హెబ్రీయుల లేఖలో కూడ క్రీస్తు జీవితములో ప్రార్థన ప్రాముఖ్యతను వివరిస్తుంది. "తన ఇహలోక జీవితమున, మృత్యువు నుండి తనను రక్షింప శక్తిగలిగిన దేవుని గూర్చి, యేసు ఏడ్పులతోను, కన్నీటితోను పెద్దగా ఎలుగెత్తి ప్రార్థించెను. ఆయన భక్తి విధేయతలు కలవాడగుట చేతనే దేవుడు ఆయన ప్రార్థనను ఆలకించెను" (హెబ్రీ 5,7). కావున మనము కూడ ప్రతి సందర్భములలో ప్రార్థన ద్వారా దేవుని మీద ఆధారపడాలి. ప్రార్థన మన జీవితములో ముఖ్యాంశము, ప్రాధాన్యత సంతరించుకోవాలి.

రెండవది వేదప్రచారము. దానికోసమే తాను ప్రకటన ద్వారా, వేద ప్రచార ఆవశ్యకతను తెలియజేస్తుంది. ఈ వేద ప్రచారము దేవుని ఆజ్ఞయే. అందువలననే పునీత పౌలు కూడా ఈ విధంగా అంటారు. "సువార్తను బోధించుచున్నంత మాత్రమున నాకు గొప్పలు చెప్పుకొనే హక్కులేదు. నిజమునకు సువార్తను ప్రకటించుటకు నేను ఆజ్ఞాపించబడితిని. కనుక సువార్తను బోధింపకున్నచో నా పరిస్థితి ఎంతో దారుణమగును" (1 కొరింతీ 9,16)

**సశేషం.....**

# శుభవచనం బైబిల్ క్విజ్

**యెహెజ్కేలు 1-24 అధ్యాయాలు**

పేరు ............................ఇంటి పేరు.........................విచారణ ..............................

## I. క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి

ఫోన్ నెంబర్..................................

1) నేను నియమించిన ............................................... దినమును పాటింపరైరి.

2) ఆ కాంతి ................................................. తేజస్సు వలె నుండెను.

3) నేను మీ ......................................................... మిమ్ము శిక్షింతును.

4) వారు నా .................................... నేను వారి .......................................... నగుదును.

5) మీరు చేయు పాపకార్యముల నుండి వైదొలగి నూత్న .................... నూత్న .................... పొందుడు.

6) బలి పీఠమునకు మధ్య ................................................ నరులుండిరి.

7) దానిపై ............................................... చిత్రమును గీయుము.

8) మీ మాటలు ............................................. మీ దర్శనములు అసత్యములు.

9) ................................... వచ్చుచున్నది ................................... సమీపమున నున్నది.

10) కనుక సజీవుడవైన ................................. యావే ........................... నా పలుకుల నాలింపుము.

11) అంతట ......................................................... నన్ను పైకి లేపెను.

12) ప్రతి కెరూబాబు రెక్కల క్రింద .............................. హస్తముల వంటివి ఉండుటకు నేను చూచితిని.

13) ఇశ్రాయేలు ............................................ తేజస్సు వానిపై నుండెను.

14) మీరు నా విశ్రాంతి దినమును ....................................................... చేయుదు.

15) వారి ........................................................ వారిని మాత్రమే కాపాడును.

16) ......................................................... దినములను పాటించుట లేదు.

17) నీ దుష్కార్యములకు గాను నీకు .......................................... విధింతును.

18) నేను ................................................ మీరు గుర్తింతురు.

19) నేను నీతో చేసికొనిన ........................................... నూత్న పరతును.

20) నేను యిశ్రాయేలీయులను ...................................... వారికొక ప్రమాణము చేసితిని.

21) నీవు కొల్పోయిన ................................. ఆ దినమున మరల పొందుదువు.

22) నేను నా ప్రజలకు ................................................ పెట్టుచున్నాను.

23) నేను నా ........................................................ నీకు ప్రసాదించితిని.

24) ఈ యెరూషలేము నగరమును నేను ................................ మధ్య నెలకొల్పితిని.


25) నేను నీ ................................................ మన్నింతును.

**శుభవచనం బైబిల్ క్విజ్ జవాబు పత్రాన్ని విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలో గానీ ఏప్రిల్ నెల 20వ తేదీలోపు మాకు పంపించాలి.**

**వచ్చే నెల పాఠ్యాంశం: దానియేలు గ్రంథం 1 -14 అధ్యాయాలు**

# ఇంద్రధనుస్సు

“ ఈ నా సోదరులలో అత్యల్పుడైన ఏ ఒక్కనికి మీరు ఇవి చేసినపుడు అవి నాకు చేసితిరి అని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను “మత్తయి 27,40). ఇతరులలో దేవుని దర్శించి వారికి తోడ్పడినపుడు మనం దేవునికి ప్రియమైన వారిగా మారుతామని తెలిపే ఈ చిత్రాన్ని రంగులమయం చేద్దాం.



**పేరు:...................................వయస్సు........తరగతి........స్థలం.................**

**సూచన :**

1. కేవలం 15 సం॥ల లోపు పిల్లలే ఈ పోటీలో పాల్గొనాలి.
2. రంగులు నింపిన చిత్రాన్ని మీ విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలోగానీ ఏప్రిల్ నెల 20వ తేదీలోపు మాకు పంపించాలి.



# "పిల్లలూ! యేసయ్య మిమ్ములను పిలుస్తున్నాడు"

**ప్రియమైన చిన్ని బిడ్డలారా!**

ఈ నెలలో మనం యేసయ్య ఉత్థాన పండుగను కొనియాడుతున్నాము. యేసయ్య సజీవుడుగా లేచాడు. సదా జీవిస్తూ మనల్ని జీవింపచేస్తాడు అన్న గొప్ప సత్యం మనం ఉత్థాన పండుగ ద్వారా ఈ లోకానికి ప్రకటిస్తున్నాం. కీర్తన కారుడు అంటున్నట్లుగా మరణము నుండి విమోచించు దేవునికి కృతజ్ఞతలు.

యెషయా 38,17-19 "నీవు నా దుఃఖమును సంతోషముగా మార్చుదువు. వినాశకరమైన పాతాళము బారి నుండి నీవు నన్ను ప్రేమతో కాపాడితివి. నా పాపములెల్ల ఎత్తి నీ వెనుక తట్టున విసరివేసితివి". ఉత్థాన పండుగ మనకు ప్రబోధించే మంచివార్త - పవిత్ర శుక్రవారంనాడు యేసయ్య అనుభవించిన బాధలు, గాయాలు, అపహాసాలు, నిందలను తండ్రి దేవుడు సంతోషంగా విజయంగా ప్రేమ గుర్తుగా మార్చారు. మనం హల్లెలూయా పాడాలి. జయజయగీతం ఆలపించాలి. ఈ లోకంలో ఎప్పుడు మనదే జయం. ఎలాంటి పరిస్థితులు మనల్ని నాశనం చేయలేవు. ఎందుకంటే ఉత్థాన క్రీస్తు మన దేవుడు, మన నాయకుడు.

యోహాను 20,19 యూదుల భయముచే శిష్యులు ఒక చోట తలుపులు మూసికొని ఉండిరి. యేసు వచ్చి వారి మధ్య నిలువబడి "మీకు శాంతి కలుగును గాక" అనెను. యేసయ్య తన ఉత్థానం ద్వారా మనకు శాంతి, సమాధానం, ధైర్యం, విజయాన్ని ఇస్తున్నారు. యేసయ్య శాంతిని మనం కలిసే ప్రతి వారికి ఇద్దాం.

అల్లేలూయా యేసయ్య మరణం జయించాడు
అల్లేలూయా యేసయ్య సదా జీవించే దేవుడు
అల్లేలూయా యేసయ్య శక్తితో సదా విజయం నాదే
అని పాడుదాం. నృత్యం చేద్దాం, యేసయ్యను స్తుతిద్దాం.



# యువత లక్ష్యాన్ని పక్కదారి పట్టించే అంశాలు

**యువత లక్ష్యాన్ని పక్కదారి పట్టించే రెండు అంశాలు:**

**1. ధనం**

పైసే జీవితం, పైసే పరమార్థం, పరమానందం. పైస లేనిదే జీవితం లేదు. పైస ఉంటేనే అన్ని జరుగుతాయి. అది మంచి అయిన కావుచ్చు, చెడైన కావచ్చు. పైస ప్రాణాన్ని ఇవ్వకపోవచ్చు కాని ఇతరుల ప్రాణాలను తీస్తుంది. "ఒకడు లోకమంతటిని సంపాదించి తనను తాను కోల్పోయిన లేక తాను నాశనమైన ఎడల ప్రయోజనమేమి?" (లూకా 9,25). ఒకప్పుడు ధనం కన్న ప్రాణం విలువ ఎక్కువ. కానీ, ఇప్పుడు ప్రాణం కన్న ధనము విలువే ఎక్కువ. "తన స్నేహితుల కొరకు తన ప్రాణమును ధారపోయు వాని కంటె ఎక్కువ ప్రేమ కలవాడు ఎవడును లేడు" (యోహాను 15,13)

ఒకప్పటి కాలంలో కొందరు స్నేహితుల కోసం జీవితాలను త్యాగం చేశారు. ఇప్పటి కాలంలో ధనం కోసం స్నేహితులని చూడకుండ వారి ప్రాణాలను తీస్తున్నారు. ఒకప్పుడు ఎంతస్థాయికి ఎదిగిన, పక్కవారితో స్నేహంగా ఉండేవారు, ఇతరులకు ఆపదవస్తే ఆదుకునేవారు. కాని ఇప్పుడు కొంతస్థాయికి ఎదగగానే మన ప్రక్క ఇంటివారు ఎవరో కూడ తెలియదు. ఆనాటి కాలంలోని తల్లిదండ్రులకు నా కుటుంబం, నా పిల్లలు అనే ఆలోచన తప్ప వేరే ఆలోచన లేకుండే, కాని ఇప్పుడు నవమాసాలు మోసి,

కని, పెంచి పోషించిన తల్లిదండ్రులకన్నా వారి స్థాయి, ధనము మాత్రమే ముఖ్యం. ప్రియ దేవుని బిడ్డలారా, జీవితం అంటే ఎంత స్థాయికి ఎదిగమన్నది కాదు. కాని ఎలా జీవించామన్నదే ముఖ్యం. ఎంత ఎదిగిన ఓదిగి ఉండడం నేర్చుకోవాలి.

**2. మధ్యం**

మధ్యం ఎలా వస్తుంది? ధనం (డబ్బు) ఉంటేనే మధ్యం వస్తుంది. ధనం లేకపోతే మధ్యం దొరకదు. మధ్యం సేవించేవాళ్ళు కొన్నిసార్లు ఏం చేస్తారో వారికే తెలియదు. మధ్యం సేవించడం హానికరం, మధ్యం సేవించి వాహనాలు నడపరాదు అని మనందరికి తెలుసు. అయిన కాని కొందరు పెడచెవిన పెట్టి మధ్యానికి బానిసలుగా మారుతున్నారు. ఎంతో మంది మధ్యపానానికి బానిసలై వారి బంగారు జీవితాలను మట్టిపాలు చేస్తున్నారు. సాధారణంగా మధ్యం సేవించేటప్పుడు, కళ్ళు ఎందుకు మూసుకుంటారు? ఎందుకంటే మన శరీరం మధ్యం సేవించడానికి సహకరించదు. మరిముఖ్యంగా మన శరీరానికి ఇష్టంలేని దానిని తీసుకుంటున్నాము కాబట్టి. మధ్యం అనగానే చిన్నా, పెద్దలేదు. చేతిలో డబ్బుంటే చాలు. అందరు సిద్దంగానే ఉన్నారు. మధ్యం మనసుకి ఉల్లాసాన్నిస్తుంది కాబట్టి, ఎప్పుడైనా ఓ సారి సరదాగా తాగితే తప్పేంలేదన్న అభిప్రాయం ప్రతి ఒక్కరిలో బలపడింది. తాగుటకు బానిసైన వారు దాన్నుంచి బయటపడడం చాలా కష్టం. ఎదిగే వయసులో ఉన్నవారి మానసిక శక్తిని మధ్యపానం నాశనం చేస్తుంది. భవిష్యత్తు గురించి ఆలోచించవలసిన యువతి యువకులు మధ్యపానానికి బానిసలవడంతో భవిష్యత్తు గురించి అసలు ఊహించడమే కష్టమని అనుకుంటారు. వారి జీవితం గాలిలో దిక్కు తెలియక తిరిగే గాలిపటంలాగా ఉంటుంది. అటువంటి వారితో నిండిన సమాజం విలువలేని, జీవములేని, అభివృద్ధి లేని సమాజంలా రూపొందుతుంది.

ప్రియ యువకులారా, ఈ తపస్సు కాలంలో మన జీవితాలకు ఏదైతే చెడు అనిపిస్తుందో దాని నుండి వైదొలగి మంచి మార్గంలో నడవడానికి ప్రయాస రసపడుదాం. మనలో ఉన్న దురలవాట్లను యేసుతో పాటు సిలువవేసి, శోధనలను జయింప మనల్ని పవిత్రాత్మతో నింపి పవిత్రమైన మార్గంలో నడవడానికి కావలసిన అనుగ్రహాలకోసం ప్రార్థించుకుందాం.

**(గమనిక-**

**దేవుడు మీ పట్ల చేసిన అద్భుతములను,**


**అసాధ్యకార్యాలను గూర్చి సాక్షమిచ్చి,**

**దేవుని నామాన్ని ఘనపర్చాలనుకునే వారు**

**ఈ నంబరులో సంప్రదించండి- 9440617357)**

# బైబిల్ దృశ్యమాలిక


మోషే 21వ జన్మదినాన్ని రాజభవనంలో జరుపుకున్నారు
మోషే! ఇక నుంచి హెబ్రీయ బానిసలపై అధికారివి నువ్వు
!
మోషే దాసులను సందర్శించాడు
అబ్బో చంపకండి నన్ను బాబోయ్ !!
?




ఇలా తన హత్యానేరం బయట పడింది. అని తెలుసుకున్నాడు.
ఫరో శిక్షిస్తాడని భయపడి మోషే పారిపోయాడు. మీదియాను దేశానికి వెళ్లి
అక్కడి పురోహితుడయిన జెత్రో కూతుళ్లను రక్షిస్తున్నాడు.



# శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు

**బారూకు 1-6 అధ్యాయాలు**

1) నీతిమంతుడే (2,6)

2) ప్రభువునకు (6,2)

3) బిడ్డలను (4,11)

4) ప్రేమించిన (3,37)

5) విగ్రహములు (6,63)

6) ప్రభువు (1,12)

7) గౌరవము (4,13)

8) అపకారము, ఉపకారము (6,34)

9) కిరీటమును (5,2)

10) దేవదూత (6,7)

11) ఊపిరి (2,17)

12) ప్రవాసమున (3,7)

13) నీతి వస్త్రమును (5,2)

14) శాశ్వతమైన (2,35)

15) దేవునికి, సృష్టికర్త కాగ్రహము (4,7)

16) యిస్రాయేలీయులను (5,9)

17) ఉపవాసముండి, ప్రార్థన (1,5)

18) సూర్యచంద్ర, నక్షత్రములను (6,59)

19) బ్రతికున్నంత (4,20)

20) అన్యదైవములను (1,22)

21) దైవములు (6,52)

22) ఊపిరి (6,25)

23) యిస్రాయేలును (2,15)

24) ధైర్యము (4,27)

25) జ్ఞాన (3,14)

**వచ్చే నెల పాఠ్యాంశం: దానియేలు గ్రంథం 1-14 అధ్యాయాలు**

# శుభాకాంక్షలు అందించండి



**జన్మదినం, వివాహము, వివాహ వార్షికోత్సవ, విచారణ పండుగలను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేయాలనుకునేవారికి ఇదొక సదావకాశం. మీరు మీ ఫోటోను, ప్రచురించవలసిన వార్తను పంపించినట్లయితే మేము మీ తరుపున ఈ మాసపత్రికలో శుభాకాంక్షలు ప్రచురిస్తాము.**

బ్లాక్ & వైట్ ఫుల్ పేజీ రూ. 1000/–

బ్లాక్ & వైట్ ఆఫ్ పేజీ రూ. 500/–

బ్లాక్ & వైట్ క్వాటర్ పేజీ రూ. 250/–

ఈ సదావకాశమును వినియోగించుకొని మీ కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలియజేయండి.

**వివరాలకు సంప్రదించండి**

9440874028

**రచయితలారా, గమనించండి ! వెంటనే రచనలు పంపండి!**

ఆధ్యాత్మిక స్ఫూర్తినిచ్చే రచనలు, కథానికలు, కవితలు, పిల్లల కథలు, మన విశ్వాసం గురించిన వివిధ అంశాలపై సామాజిక స్ఫూర్తినిచ్చే రచనలు వెంటనే పంపండి. **మీ రచనలు ప్రతినెల 12వ తేదిలోగా చేరాలి.** అలస్యంగా వచ్చే రచనలు పరిశీలింపబడవు.

**వివరాలకు సంప్రదించండి**

9398764408

**ఈ పత్రికను పొందాలనుకునే వారు మీ వివరాలు, అడ్రస్ మాకు పంపించండి**

**వార్షిక చందా 120 రూ॥లు**

**మా అడ్రస్**

**జీవస్వరం**

బిషప్స్ హౌస్, మంచిర్యాల – 504 208

మంచిర్యాల జిల్లా, తెలంగాణ

Cell : 9398764408, e-mail : jeevaswarammagazineadb@gmail.com